
క్లుప్తంగా

వేములపల్లి ఎస్ఐగా వెంకటేశ్వర్లు



వేములపల్లి : మండల నూతన ఎస్ఐగా వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన విజయ్‌కుమార్ నల్లగొండ వీఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకటేశ్వర్లుని పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా లోకేష్



మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్-1 ఎస్ఐగా పి. లోకేష్ సోమవారం రాత్రి బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కె. నరేష్‌పై పలు ఆరోపణలు రావడంతో ఎస్పీ కార్యాలయానికి ఆటాచ్ చేశారు. ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా సూర్యాపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న పి.లోకేష్ బదిలీపై మిర్యాలగూడ రూరల్‌కు వచ్చారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన ఎస్ఐ లోకేష్‌కు ఏఎస్ఐలు ఉమాపతిరావు, రాములునాయక్‌లతో పాటు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

లాటరీలు నిర్వహిస్తే కేసులు

గుర్రంపోడు : ప్రభుత్వం లాటరీలను నిషేధించినందున దసరా సందర్భంగా మేక మాంసం, మద్యం బహుమతులంటూ లాటరీలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వేమిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. లాటరీల పేరుతో ప్రజలను మోసం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

వాసవి క్లబ్ డైమండ్ నేత్రనిధికి కళ్లు దానం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన మద్ది సక్కుబాయి శనివారం మృతి చెందింది. దీంతో ఆమె నేత్రాలను సోమవారం వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ ప్రోత్సాహంతో వాసవి క్లబ్ డైమండ్ నేత్రనిధికి కుటుంబ సభ్యుల అనుమతితో కళ్లు దానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నేత్రనిధి సెక్రటరీ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, క్లబ్ రీజియన్ -7 ఆర్‌సీ సామా శ్రీనివాస్, ఆర్ఈసీ మందాలపు శ్రీనివాస్, వాసవి డైమాండ్ క్లబ్ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు, వనితాకు వందనం ఉపాధ్యక్షులు సుమతి, ఐ టెక్నికల్ రమేష్ ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మిర్యాలగూడ : బేస్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు మిర్యాలగూడ మండలానికి చెందిన కె.వినయ్‌కుమార్, ఆర్.కావ్య, ఎస్.కీర్త, బి.సంగీతలు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేశ్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 14, 15, 16 తేదీల్లో నిర్మల్ జిల్లాలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్స్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 2 నుంచి 6వరకు పంజాబ్‌లోని సంగూరులో 32వ జాతీయ స్థాయి జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. సత్తా చాటిన విద్యార్థులను చిర్ర మల్లేష్, పాశం నరసింహారెడ్డి, శంకర్, స్వామికుమార్, వెంకటేశ్వర్లు, రవి, జోజి, శివ, వరమ్మ, లక్ష్మీ, మౌనిక, శాంతి, ఉషశ్రీ, శోభా అభినందించారు.

సమాజ సేవతోనే సంతృప్తి

త్రిపురారం : సమాజ సేవతోనే సంతృప్తి ఉంటుందని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధనావత్ ధన్‌సింగ్ నాయక్ అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా గ్రామాల్లో రూ. 1.50లక్షలతో 30 సిమెంట్ బెంచీలను మండలంలోని రూప్ల తండాకు చెందిన మారు ధన్‌సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి బెంచీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, జయరాం నాయక్, చందు నాయక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పెద్దవూర : నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, విత్తనాలను విక్రయించిన దుకాణ దారులపై పీడీ యాక్టు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని కుంకుడుచెట్టుతండాలో పత్తి విత్తనాలు వేసి మోసపోయిన రైతుల పత్తి చేలను పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతులను మోసం చేసిన దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని, పీడీ యాక్టు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జవాజీ వెంకటేశ్వర్లు, రాజేష్‌నాయక్, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

షాక్ కొడుతున్నా పట్టించుకోరా!

- ఎన్నెస్పీ ఆవరణలోని ఇనుప స్తంభానికి సరఫరా అవుతున్న కరెంట్
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- భయాందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు



త్రిపురారంలో ఎన్నెస్పీ కార్యాలయ ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎన్నెస్పీ క్యాంపు ఆవరణలో ఎంపీడీఓ కార్యాలయంతో పాటు కొంత మంది నివాసాలకు విద్యుత్ సరఫరా నిమిత్తం గతంలో ఇనుప విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. దీంతో ఇనుప స్తంభం శిథిలావస్థలకు చేరడంతో షాక్ కొడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల నుంచి మండలంలో నిత్యం వర్షాలు కురుస్తుండడంతో ఇనుప విద్యుత్ స్తంభం చుట్టూ కూడా ఎర్త్ వస్తుంది. ఇదే క్యాంపు ఆవరణలో ఎంపీడీఓ కార్యాలయంతో పాటు తహసీల్దార్, వ్యవసాయ శాఖ, స్త్రీనిధి, ఉపాధిహామీ కార్యాలయాలు, పక్కనే బాలికల హాస్టల్ ఉంది.వివిధ పనుల నిమిత్తం వందలాది మంది ప్రజలు ఇక్కడికి పనులు నిమిత్తం వస్తుంటారు. ఇక్కడ నివాసం ఉంటున్న వారి చిన్న పిల్లలు సైతం ప్రతి రోజూ ఆటలు ఆడడానికి వస్తుంటారు. వర్షకాలం కావడంతో మరింత ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ఇక్క కొందరు వ్యక్తులు స్తంభాన్ని పట్టుకోవడంతో ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నాయి. అయితే గత పల్లె ప్రగతి కార్యక్రమంలో ఇనుప విద్యుత్ స్తంభాన్ని అధికారులు గుర్తించి పక్కనే నూతన స్తబం ఏర్పాటు చేసి మామా అనిపించారు.

సిమెంట్ స్తంభం ఏర్పాటు చేసినా..

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పల్లె ప్రగతి కార్యక్రమంలో పలు విద్యుత్ పనులు గుర్తించి పనులు చేయాల్సి ఉండగా ఎన్నెస్పీ ఆవరణలో ఇనుప స్తంభం వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యుత్ అధికారులు సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేసి లైన్ సిద్ధంచేశారు. సుమారు 15 నెలలు గడుస్తున్నా కొత్త విద్యుత్ స్తంభానికి లైన్ ఏర్పాటు చేయకుండా పాత ఇనుప స్తంభాన్నే కొనసాగిస్తున్నారు. అయితే ఎన్నెస్పీ కార్యాలయంలో ఓ అధికారి తమ అనుమతి లేకుండా నూతన లైన్‌ను ఎలా ఏర్పాటు చేస్తారు. అంతా మీ ఇష్టం వచ్చినట్లు చేస్తారా అంటూ విద్యుత్ అధికారులను అడ్డుకోవడం వల్లనే నూతన లైన్‌కు విద్యుత్ సరఫరా ఇవ్వలేకపోతున్నామని విద్యుత్ అధికారులు పేర్కొంటున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న ప్రమాదాన్ని గుర్తించకుండా ఎన్నెస్పీ అధికారులు అడ్డుపడడం ఎంటని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇనుప విద్యుత్ స్తంభం సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉంది



ఇనుప విద్యుత్ స్తంభం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్నా నూతన లైన్‌కు సరఫరా ఇవ్వకుండా అడ్డుపడుతున్న ఎన్నెస్పీ అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. క్యాంప్‌లో చిన్న పిల్లలు ఆడుకుంటూ ప్రమాదానికి గురవుతున్నారు. హాస్టల్ విద్యార్థులకు కూడా ప్రమాదకరంగా ఉంది. తక్షణమే నూతన లైన్‌కు సరఫరా జరపాలి.

– పానుగోటీ హరీశ్, త్రిపురారం

ఇనుప స్తంభాన్ని మార్చాలి



అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో నిత్యం చాలా మంది వివిద పనుల నిమిత్తం వస్తుంటారు. ఇక్కడే ఇనుప విద్యుత్ స్తంభానికి విద్యుత్ సరఫరా ఉండడం వల్ల వర్షాలకు కరెంటు వస్తుంది. కొందరికి కరెంటు షాకు కూడా కొట్టింది. వెంటనే విద్యుత్ ఇనుప స్తంభం మార్చాలి. కొత్త లైన్‌కు అధికారులు విద్యుత్ సరఫరా చేయాలి.

– జంగిలి శ్రీనివాస్, త్రిపురారం

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి



పులిచర్లలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈఓ రాములు, తదితరులు

పెద్దవూర : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. సోమవారం మండలంలోని పులిచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మెండె రాఘవరెడ్డి సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డిని శాలువాలు, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరారెడ్డి, మహేష్, ఉపాధ్యాయులు సుదర్శన్, నర్సిరెడ్డి, సైదిరెడ్డి, వెంకన్న, పీడీ మురళీ, షానాజ్, సాంబయ్య, బుజ్జమ్మ పాల్గొన్నారు.

అనుమతి లేని ఇటుక బట్టీలను తొలగించాలని వినతి

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ పరిధిలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను తొలగించాలని సోమవారం ప్రజావాణిలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్, ఎస్ఐలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. గ్రామంలో అనుమతులు లేకుండా బట్టీలు నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు. గ్రామానికి సమీపంలోని బట్టి ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలతో తమకు ఇబ్బందికరంగా మారిందని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయికి విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నాగార్జునసాగర్ : అథ్లెటిక్స్‌లో మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడినతరగతుల గురుకుల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జిల్లా అథ్లెటిక్స్ మీట్ ఆదివారం నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించారు.అండర్-14,18,20 విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్-14 విభాగంలో ఎం.నగేశ్ (ట్రియథ్లాన్(బి) ప్రథమస్థానం,అరవింద్(ట్రియథ్లాన్(ఎ)ప్రథమ స్థానం, ఏ.సంపత్ (ట్రియథ్లాన్(సి) 600మీటర్లు తృతీయ స్థానం,బి.శివ(ట్రియథ్లాన్(డి) షాట్‌పుట్ తృతీయ స్థానం సాదించారు. అండర్-18 విభాగంలో.. ఎం.చందు 100మీటర్లు ప్రథమ స్థానం,200మీటర్లలో ద్వితీయ స్థానం.ఎం.భరత్‌షాట్‌పుట్ ప్రథమ స్థానం,జె.సాయి 200మీటర్లు ప్రథమ స్థానం,జి.శివ హైజంప్ ప్రథమ స్థానం,జి.స్టీవెన్ 100మీటర్లు ద్వితీయ స్థానం,లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచాడు. అండర్-20 విభగంలో... ఎం.రాఘవేందర్ లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం,200మీటర్లలో ద్వితీయ స్థానం. జి.ప్రేమ్‌కుమార్ 100మీటర్లలో ప్రథమ స్థానం,కె.గణేష్ 400మీటర్లలో ప్రథమ స్థానం,షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం.ఆర్. సాయితేజ డిస్కస్‌త్రో ప్రథమ స్థానం, ఎం.రవీందర్ షాట్‌పుట్ ప్రథమ స్థానం,ఆర్.కార్తీక్ 1500మీటర్లు ప్రథమ స్థానంలో నిలిచాడు. క్రీడాకారులకు పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, డిగ్రిక శాల ప్రిన్సిపాల్ రవీంద్రచారి, ఏటీపీ మాధవీలత, పీడీ విజయ్‌కుమార్, జ్యోతి, అరుణ, పీఈటీ నర్సింహులు అభినందనలు తెలిపారు.

విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి



గుర్రంపోడు : తరి రామును సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఆయనను పలువురు ఉపాధ్యాయులు పూలమాల, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశ్, షర్ఫొద్దీన్, సత్యనారాయణ, సైదులు, పాల్గొన్నారు.

ఎంఈఓలకు సన్మానం

పెద్దవూర, గుర్రంపోడు : మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం తరి రామును పెద్దవూర, గుర్రంపోడు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరారెడ్డి, మహేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, దేవేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పెద్దవూర మండల ఎంఈఓగా పని చేసి మిర్యాలగూడ ఎంఈఓగా వచ్చిన బాలునాయక్‌ను సోమవారం స్థానిక ఎమ్మార్పీ భవనంలో పెద్దవూర మండల పీఆర్‌టీయూ-టీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పెద్దవూర అధ్యక్షుడు వీరారెడ్డి, మహేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సింహ్మానాయక్, దేవేందర్, వెంకట్‌రెడ్డి, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు



ఆదిత్య పాఠశాలలో విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో సోమవారం విద్యార్థినులు సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండుగని, ఈ పండుగను రాష్ట్రంలోని మహిళలందరూ ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. అనంతరం బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, కౌన్సిలర్ శాగ జయలక్ష్మి, కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి, ట్రస్మా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ గాదె రవీందర్‌రెడ్డి, నాయకులు సిద్దునాయక్, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస్ స్కూల్‌లో..

పట్టణంలోని అభ్యాస్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులు బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడి అలరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత వంగాల నిరంజన్‌రెడ్డిపుష్పలత, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో పలువురి ప్రతిభ



నాగేశ్వర్‌రావు



త్రివేణి

మిర్యాలగూడ : డీఎస్సీ ఫలితాల్లో దామరచర్ల మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన భూక్యా నాగేశ్వర్‌రావు జిల్లా 41వ ర్యాంకు సాధించగా ఎస్టీ కేటగిరిలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ సబ్జెక్ట్‌లో జిల్లా మొదటి ర్యాంక్ సాధించారు. అమ్మానాన్నలు సైదానాయక్, నాజీబాయి, భార్య రమ్య, స్నేహితుల ప్రోత్సాహంతో తనకు ఈ ర్యాంకు వచ్చిందని, గ్రూప్-2 సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.

త్రివేణికి జిల్లా స్థాయి 20వ ర్యాంకు

డీఎస్సీ ఫలితాల్లో మాడ్గులపల్లి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన కట్టా త్రివేణి 78.93 మార్కులతో జిల్లా స్థాయిలో 20వ ర్యాంకు సాధించింది. మధ్య తరగతి కుటుంబానికి చెందిన త్రివేణి తల్లిదండ్రులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి సుజాతలు చికెన్ షాపు నడుపుతూ కవల పిల్లలైన ఇద్దరిని కష్టపడి చదివించారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెద్ద కూతురు త్రివేని ఇంటర్ ముగియగానే 2017లో పెళ్లి చేశారు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో త్రివేణి పట్టుదలతో చదివి భర్త సహకారంతో, కుటుంబసభ్యులు తోడ్పాటుతో ఇంటి వద్దనే ప్రిపేర్ అయి టీఆర్‌టీలో 20వ ర్యాంకు సాధించి తన కళను నేరవేర్చుకుంది.

విజయేంద్రచారికి 4వ ర్యాంక్



హాలియా : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో సాంఘీక శాస్త్రం సబ్జెక్టులో జిల్లా స్థాయిలో 4వ ర్యాంకు సాధించాడు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ (14వ మైలు)కు చెందిన విజయేంద్రచారి ఎంఏ పూర్తి చేశాడు. 2013-14లో నాగార్జున సాగర్‌లోని ప్రభుత్వ కళాశాల్లో బీఈడీ పూర్తి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఈడీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. ఆ తరువాత 2019లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగానికి ఎంపికైన విజయేంద్రచారి ప్రస్తుతం నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో సాంఘీక శాస్త్రం సబ్జెక్టులో 79.30 మార్కులతో జిల్లాస్థాయిలో 4వ ర్యాంకు సాధించాడు. తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహానికి తోడు అంకుఠిత దీక్షతో ఈ విజయం సాధ్యమైందని విజయేంద్రచారి తెలిపారు.

ప్రశాంతికి 6వ ర్యాంకు



హాలియా : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో హాలియా పట్టణానికి చెందిన మేకల ప్రశాంతి ఎస్జీటీ పోస్టులో జిల్లా స్థాయిలో 6వ ర్యాంకు సాధించింది. మేకల ప్రశాంతి స్థానికంగా ఉన్న నిర్మల హైస్కూల్‌లో టెన్త్ పూర్తి చేసి ఆ తరువాత పట్టణంలోని ఆల్ఫా కళాశాల్లో ఇంటర్, డిగ్రీ (బీఎస్సీ) పూర్తి చేసింది. టీటీసీ కోర్సు పూర్తి చేసిన మేకల ప్రశాంతి భర్త రాజశేఖర్ యాదవ్ ప్రోత్సాహంతో డీఎస్సీ కోసం ఆమె ఏడేళ్లుగా శ్రమిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ-2024 పరీక్ష రాసింది.

వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులో అనిల్‌కు 2వ ర్యాంక్



త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన హనుమంతు అనిల్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా 2వ ర్యాంక్ సాధించాడు. 2 ఏళ్లుగా అవనిగడ్డలో ఉంటూ డీఎస్సీకి సన్నద్ధమైనట్లు తెలిపారు. 2023లో విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఇంటర్‌లో 50శాతం మార్కులు ఉంటేనే అర్హులనే నిబంధనలపై హైకోర్టు నుంచి అనుమతి తెచ్చుకొని జిల్లాలో ఉన్న ఆరు పోస్టులలో 2వ ర్యాంక్ రావడం సంతోషంగా ఉందన్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు అనిల్‌ను అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

త్రిపురారం : మండలంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మేదరి శైలజ ఇటీవల నిడమనూరు మండలంలోని బొక్కమంతల పాడు వద్ద ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి గల్లంతై మృతిచెందింది. దీంతో సోమవారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మేదరి శైలజ ముగ్గురు కూతుర్లను ఏం చదువుకుంటున్నారని ఆరా తీశారు. కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే కాలుకు గాయం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మూర్తి భరత్ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, రవి, ఆలంపల్లి జానయ్య, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

నాగార్జునసాగర్ : స్వచ్ఛతా హీ సేవా 2024లో భాగంగా నందికొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎవరికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని మున్సిపల్ కమిషనర్ డి. శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ ఆదాసు నాగ మణి విక్రమ్, డాక్టర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హాలియా : స్వచ్ఛతా హీ సేవ 2024లో భాగంగా హాలియా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బందికి సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమా నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ తావు నాయక్, వైస్ చైర్‌పర్సన్ సలహాదారు ఆంజనేయులు, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, మేనేజర్ ఎంఏ రషీద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, సూపర్‌వైజర్ సబిత, హెల్త్ అసిస్టెంట్ సైదులు, జావిద్, ఏఎన్‌ఎం లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హాలియా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యాదయ్య అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సీహెచ్ రాజు, డాక్టర్ కాంతయ్య, ఉన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థులకు మెడల్స్

మిర్యాలగూడ : మండలంలోని తుంగపాడులో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈనెల 29న పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సాధించినట్లు ప్రిన్సిపాల్ లొగొసెట్టి రంజిత తెలిపారు. సోమవారం విద్యార్థులకు బహుమతులను అందజేసి మాట్లాడారు. నేటి సమాజంలో విద్యార్థినులకు, మహిళలకు కరాటే ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం ఆడపిల్లల భద్రత కోసం పాఠశాలలో కరాటే శిక్షణ అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కోటేష్, వెంకటేష్, సుశీల పాల్గొన్నారు.



మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రంజిత

సంక్షిప్త సమాచారం

● ఆర్థిక సాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన ఎడ్ల మాధవ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా పట్టణానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబసభ్యులకు రూ.10 500 వేలు ఆర్థికసాయంగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, జహంగీర్‌బాబా, వెంకటయ్య, సైదులు, కృష్ణయ్య, తిర్పతయ్యగౌడ్, వెంకటేష్, నరసింహ, బాలయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

● బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి

దేవరకొండ : భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ వీరేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కేతావత్ లాలూనాయక్, నరేందర్‌రెడ్డి, వెంకటేష్, కరుణాకర్, పబ్బు సైదులు, సాంబశిగౌడ్, పాల్గొన్నారు.

● పీఏసీఎస్ బలోపేతానికి కృషి చేయాలి

వేములపల్లి : ప్రాథమిక సహకార సంఘం బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతుల వేదికలో నిర్వహించిన పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డైరెక్టర్లు లక్ ప్రకాశ్, బట్టు మాధవరెడ్డి, పాపయ్య, ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

● దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : సార్వత్రిక దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ధర్మనాయక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఇంటింటికి వెళ్లి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బడికి దూరమైన గృహిణులు, ఇతర ఉద్యోగులు, నిరుద్యోగులు ర విద్య ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియేట్ చదువుకునే అవకాశం ఉందన్నారు. పూర్తి సమాచారం కోసం సెల్ నంబరు -9959196955, 9949003937ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, తావుర్య, పేరయ్య తదితరులు ఉన్నారు.